# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: మార్చి 11, 2014

**<u>రాజ్య సభ ప్రతిపక్ష ఉపనాయకులు, బీజేపి ఎం.పి. శ్రీ రవి శంకర్ ప్రసాద్ గారి పత్రికా ప్రకటన</u>**

## ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న తమ ప్రభుత్వం సృష్టించిన సమస్యలపై జవాబు లేని రాహుల్ గాంధీ తప్పుడు చరిత్రకు పాల్పడుతున్నారు

2014 ఎన్నికలు ఇప్పటి సమస్యలైన పెరుగుతన్న నిరుద్యోగము, దేశము యొక్క అభివృద్ధి క్రమం అత్యంత కనిష్టానికి, అంటే 4.7% శాతంకు పడిపోవడము , ప్రజల సొమ్మును దోచేయ్యడం, దేశమంతటా నెలకొని ఉన్న అభద్రత లాంటి మరిఎన్నో సమస్యలు దేశాన్ని పీడిస్తూ దేశ ప్రతిష్టకు భంగము కలిగించుచున్నాయి. భారత ప్రజలు మార్పును కోరుకొంటున్నారు. ఇటువంటి న్యాయమైన ప్రశ్నలకు రాహుల్ గాంధీ దగ్గర ఉన్న జవాబు ఏమిటి? తన దగ్గర ఏమి లేదు, కాబట్టి అతను మన దృష్టిని మరలించుట కొరకు మహాత్మా గాంధీ గారి మరణములో ఆర్.ఎస్.ఎస్. హస్తమువున్నదని పూర్తిగా అవాస్తవమైన అభాండాలను వేస్తున్నారు. జస్టిస్ కపూర్ కమిషన్ తో సహా ఎన్నో కమిషన్ లు ఈ విషయముపై వేయడము జరిగి ఈ అభాండాలలో నిజం లేదని తెల్చినది. ఒక వైపు శ్రీ రాహుల్ గాంధీ గారికి చరిత్రపై అవగాహన లేదు, మరొక వైపు అతని ప్రసంగ రచయిత తన పనిని సరిగ్గా చేయలేదు.

మహాత్మా గాంధీ గారి మనుమడైన శ్రీ రాజ్ మోహన్ గాంధీ సర్దార్ పటేల్ యొక్క చరిత్ర "పటేల్ –ఎ లైఫ్" అనే పుస్తకాన్ని వ్రాసారు. దానిలో రచయిత 472వ పేజిలో సర్దార్ పటేల్ జవహర్ లాల్ నెహ్రు కు 27.02.1948 తారీఖున వ్రాసిన ఉత్తరంలో ఉన్న విషయాలను ఇలా ప్రస్తుతించారు:

*<u>పటేల్ నెహ్రు గారికి, 27.2.48: "బాపు గారి హత్య కేసులో జరిగే పరిశోధనల సరళిని నేను రోజు గమనిస్తున్నాను. నేను రోజు సాయంత్రములో చాలా భాగాన్ని సంజీవి (ఇంటెలిజెన్స్ అధిపతి మరియు ఢిల్లీ ఐ.జి.) తో ఆ రోజు జరిగిన పరిసాధనలో బయట పడ్డ విషయాలపై ఆదేశాలు ఇచ్చుట లాంటి విషయాలకు కేటాయిస్తున్నాను.</u>*

*ఆరోపితులందరూ చాల సుధీర్ఘమైన వివరాలను ఇచ్చారు... ఆర్.ఎస్.ఎస్. కు దీనిలో ఏ విధమైన సంభందము లేదని వారి వివరాల ద్వారా తెలియ వచ్చుచున్నది. ఈ కుట్ర (వ్యూహం) రచించినది, అది అమలు చేసినది హిందూ మహాసభ యొక్క మూఢభక్తుల దళం."*

కాబట్టి సర్దార్ పటేల్ గారు దీనిలో ఆర్.ఎస్.ఎస్.కు ఎటువంటి సంబంధము లేదని పొలీస్ విచారణ ఆధారంగా చెప్పారు. ప్రజల నుంచి ఎటువంటి ఉత్సాహము ఆదరణ లభించక పోవడముతో కాంగ్రెస్ దిగాలు పడివున్నది. ఇంతకిమునుపు ఎప్పుడూ లేని విధముగా ఘోర పరాజయము పాలవుతుందని అంచనా. కాబట్టి ఇటువంటి అసత్యపు ప్రచారాలకు పూనుకొంటున్నది, దీనిని ప్రజలు తిప్పికొడుతారు.

**నెహ్రూ-ఇందిరాగాంధీ హయాం లో సర్దార్ పటేల్ కు, మౌలానా ఆజాద్ కు ఎందుకు భారత రత్న ఇవ్వలేదు?**

అసత్యపు చరిత్ర ప్రచారము చేస్తున్న కాంగ్రెస్ మరియు రాహుల్ గాంధీ ని చరిత్రకు సంభందించిన ఒక ప్రశ్నను కాంగ్రెస్ పార్టీని ప్రతేకంగా రాహుల్ గాంధీని అడగ వలసిన వుంది. సర్దార్ పటేల్ మరియు ఆజాద్ గార్లు దేశం కొరుకు ఎంతో సేవచేసి భారత రత్నకు అర్హులైనవారు. సర్దార్ పటేల్ 1950లో మరణించారు. ఆజాద్ గారు 1959లో మరణించారు. మన దేశానికీ స్వతంత్రము వచ్చిన తరువాత నెహ్రూగారు 17 సవత్సరములు ప్రధానిగా వున్నారు, ఇందిరాగాంధీ 16 సవత్సరములు ప్రధానిగా మరియు రాజీవ్ గాంధీ 5 సవత్సరములు ప్రధానిగా వున్నారు. 38 సవత్సరముల సుధీర్ఘ కాలములో ఇందిరాగాంధీ, నెహ్రూతో సహా ఎంతోమంది దేశనాయకులకు భారత రత్నను ప్రకటించారు.

నెహ్రూ మరియు ఇందిరా కాలంలో ఈ ఇద్దరు భారతీయులు భారత రత్నకు ఎందుకు అర్హులు కారు అన్న విషయాన్నీ దేశము తెలుసుకోవాలనుకొంటున్నది. శ్రీ నరసింహారావుగారి ప్రభుత్వం ఉన్నప్పుడే పటేల్ కు 1991లో ఆజాద్ కు 1992లోభారతరత్నను ఇచ్చారు. సర్దార్ పటేల్ ను మరియు ఆజాద్ ను ఎందుకు వేరుగా చుసినదో చెప్పమని బీజేపి రాహుల్ గాంధీని ప్రశ్నించాలని అనుకొంటున్నది. ఇప్పటి కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ట, గౌరవం అంటే కుటుంబానిది మాత్రమే.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*